**గౌరవనీయ న్యాయమూర్తి రమేష్ రంగనాధన్**

**సివిల్ రివిజన్ పిటిషన్ సంఖ్య.93/2015**

**ఉత్తర్వు:**

ఓ.ఎస్.నెం.205/2005లో దావా వేసిన వాదియే ఇక్కడ పిటిషనరు.'బి' షెడ్యూల్ అస్థిపై తన హక్కును తన పేరున ప్రకటించి, ఉపశమనము కలగించుటకు దావా పత్రాన్ని సవరించడానికి తనకు అనుమతి ఇవ్వాలని సి.పి.సి. 17వ నిబంధనలోనిVIవ ఆర్డర్ క్రింద ఐ.ఎ.నెం. 335/2004ను దాఖలు చేసెను.

తేది. 14/11/2014 నాడు రివిజన్ క్రింద జారీ చేసిన ఉత్తర్వు ద్వారా, మదన పల్లె ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి, ఈ వ్యాజ్యం 2005వ సంవత్సరానికి చెందింది అని పేర్కొంటూ,'ఎ' షెడ్యూలు ఆస్తిని విభజించడానికి, పిటిషనరుకు దావా 'బి' షెడ్యూలు ఆస్థిని కేటాయించాలని, ప్రతివాదులను ఆదేశించడానికి సదరు వ్యాజ్యన్ని దాఖలు చేసారని పేర్కొనిరి. దావా "బి" షెడ్యూల్ ఆస్తిపై అవరోధము లేని స్వాధీనతతో అనుభవించుటలో జోక్యం లేకుండా 9 నుండి 12 ప్రతివాదులను నిరోధించడానికి ఒక శాశ్వత నిషేధాజ్ఞ కోసం, దావా వేసెనని, షెడ్యూల్ ఆస్తిపై పిటిషనరు క్లెయిమ్ ను తిరస్కరిస్తూ ప్రతివాదుల సంఖ్య.9 నుండి 12 లిఖిత పూర్వక వాంగ్మూలాలను దాఖలు చేసారని, 23/08/2012 తేదీన ఇరు వర్గాల సాక్ష్యాలు పూర్తి అయ్యాయి. 05/09/2012 తేది నుండి వాదన కోసం ఈ అంశం వచ్చినప్పుడు, వ్యాజ్యంలో తన

భార్య అయిన నెం.13 ప్రతివాదిని చేర్చాలని ఒక పిటిషన్ను పిటిషనరు దాఖలు చేసారని, పిటిషన్ ను అనుమతించడమయినదని పేర్కొనిరి ప్రతివాది సంఖ్య.13గా నమోదు అయిన తర్వాత ప్రొసీడింగ్స్ కొనసాగుతున్నప్పుడు, పిటిషనరు, ప్రస్తుత పిటిషన్ ను దాఖలు చేసారు. 'బి' షెడ్యూల్ ఆస్తిపై పిటిషనరు, క్లెయిమ్ ను తిరస్కరిస్తూ 2005లో నెం.9 నుండి 12 ప్రతివాదులు వారి లిఖిత పూర్వక వాంగ్మూలాలను దాఖలు చేసారు. ఆ తర్వాత సాక్ష్యాన్ని వారు ఉంచారు. పిటిషనరు తన హక్కును, యజమాన్యాన్ని వారు తిరస్కరిస్తున్నారని, ఇది వరకే అతనికి అవగాహన ఉన్నప్పటికే తన హక్కుల గూర్చిన వినతిలో సవరణ కొరకు అతను దావాలో ఎటువంటి చర్యలు తీసుకోలేదు. దావాను సవరించడానికి చర్యలు తీసుకోనందుకు పిటిషనరు ఎటువంటి వివరణకు ఇవ్వలేదు. ఇరు వర్గాల సాక్ష్యాలు పూర్తి అయిన తర్వాత, అంశం చివరి దశకు చేరినపుడు దరఖాస్తును దాఖలు చేసెను.

> శ్రద్ధ వహించినప్పటికి, విచారణ ముందే పార్టీ అంశాన్ని లేవనెత్తలేదని కోర్టు నిర్ధారించుకుంటే తప్ప విచారణ ప్రారంభమైన తర్వాత సవరణకు అనుమతించాలనే దరఖాస్తును సి.పి.సిలోని ఆర్డర్ VI రూల్ 17 అడ్డుకుంటుంది.

2005 సంవత్సరము లోనే 9 నుండి 12 గల ప్రతివాదులు వ్రాత పూర్వక వాంగ్మూలాన్ని దాఖలు చేసినందున, విచారణ ప్రారంభానికి ముందే 'బి' షెడ్యూల్ ఆస్తిపై తన హక్కు,యాజమాన్యాన్ని ప్రతివాదులు తిరస్కరించాలని, దావా వేసిన వ్యక్తికి తెలుసని స్పష్టం అవుతుంది శ్రద్ధ వహించినప్పటికి, విచారణ ప్రారంభానికి ముందు పిటిషన్ దారు సవరణకు కొరలేకపోయేనని

చెప్పలేము. తదనుసారంగా, ఐ.ఎ.ను కొట్టివేయడమైనది.

ఈ, కోర్టు సమక్షంలో పిటిషనరు తరపు న్యాయవాది అయిన శ్రీ.ఎన్.ప్రమోద్ దిగువ కోర్టులో పేర్కొన్న అదే అంశాలను ఈ కోర్టు సమక్షంలో ఆయన పునరుద్ఘాటించారు.దిగువ కోర్టు, గుర్తించిన విధంగా, 2005వ సంవత్సరములో వ్రాత పూర్వక వాంగ్మూలము దాఖలు చేయబడెను. ఆ తర్వాత సాక్షుల ద్వారా, సాక్ష్యులను తీసుకోవడమైనది. వాదనల దశలో మాత్రమే ఈ పిటిషన్ ను ప్రస్తుతం దాఖలు చేయడమైనది.ఈ కోర్టులో కూడా పిటిషనరు శ్రద్ధ వహించినట్లుగా నిరూపించలేకపోయెను.జోక్యం చేసుకోవడానికి భారత రాజ్యాంగములోని ఆర్టికల్ 227 క్రింద విచక్షణను కనబరచి,జోక్యం చేసుకొనుటకు ఎటువంటి కారణము లేదు.

ఎలాంటి స్పష్టమైన చట్ట విరుద్ధ అంశము దిగువ కోర్టు ఉత్తర్వులో లేనందున సివిల్ రివిజన్ పిటిషన్ విఫలమైనది. తదనుసారంగా కొట్టివేయడమైనది.పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు ఏవైనా ఉంటే అవి కొట్టివేయబడతాయి.ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వు ఉండదు.

______________________________

**రమేష్ రంగనాథన్, న్యాయమూర్తి**

**ఫిబ్రవరి 13,2015**